# మా సుబ్బారావు మా రేడియో

'జయంతి'

కాఫీ కాఫీ, ఇడ్లీ వడ, మల్లె పూలు, కనకాంబరాలు అంటూ కేకలు, సందడితో మెలకువ వచ్చింది. వెంటనే లేచి షట్టర్ తీసి చూశాను. విజయవాడ. టైం చూసుకున్నాను. రైట్ టైమే. లేచి కిటికీ పక్కన కూర్చున్నాను. తెలిసిన మొహాలు ఏవైనా కనపిస్తాయేమో అని జనం వంక చూస్తూ ఉంటే మేగజైన్ల బండీ వచ్చింది. అతన్ని ఆగమని హాండ్ బాగ్ తీసుకుని ప్లాట్‌ఫాం మీదికి దిగి మంచి నవల కోసం వెతుకుతూ ఉంటే "లక్ష్మీ" అని పిలుపు వినిపించింది. వెనక్కి తిరిగి చూశాను. సుబ్బారావు.

"ఏమిటే? ఎక్కడినించి నొస్తున్నావు? ఎక్కడికి వెళుతున్నావు?నువ్వొక్కదానివేనా? రామంగాడుకూడా వస్తున్నాడా?" అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

"ఆయన రాలేదు. నేను ఒక్కతినే హైదరాబాద్ వెళుతున్నాను" అని చెప్పాను.

"ఆ, ఏమిటీ—అంతా కులాసాఏనా మీ వాళ్ళంతా బాగున్నారా?" అంటూ మరిన్ని ప్రశ్నలు వేశాడు.

అన్నింటికి సమాధానాలు చెప్పి "మీరు బాగున్నారా? రమా పిల్లలూ కులాసాయేనా?" అని అడిగాను.

"ఆ అంతా బాగున్నారు" అంటూ సమాధానం చెబుతూ నవ్వాడు. అంతలోనే సీరియస్ అయిపోయి "నీ సీట్ ఎక్కడ? నీ సామాన్లేవీ?" అని అడిగాడు. చెప్పాను.

వెంటనే ఆదరా బాదరా పరిగెత్తుకుంటూ వెళ్ళి రైలు ఎక్కాడు. ఆయోమయంగా అతని వెనకే వెళ్ళాను. నా కుపేలోకి వెళ్ళిపోయాడు తిన్నగా.

"లక్ష్మీ! సామాను సర్దేసుకో. ఇక్కడ దిగి నాలుగు రోజులుండి వెళుదువు గాని" అన్నాడు కొట్టినట్టే.

"వద్దండీ వద్దు. ఇప్పటికి వెళ్ళిపోనివ్వండి. మరోసారి ఇద్దరం కలిసి వస్తాం" అని బతిమాలాను. వూహూ వినలేదు. మొండిపట్టు పట్టాడు. మరింత దీనంగా బతిమాలాను.

"సరే. నీ ఇష్టం. ఎంత చెప్పినా వినకపోతే నే నేం చేసేది. ఎంతైనా నేను పరాయి వాడినే కదూ! ఇదే మీ సొంత అన్నయ్య అయితే మధ్యలో ఆగకుండా తిన్నగా వెళ్ళి పోయేదానివేనా?" అంటూ నిష్ఠూరాలు ఆడాడు.

"కాదు అర్జెంటుగా వెళ్ళాలి కదా అందుకే" అని చెబుతూ ఉండగానే "ఒక్క నిమిషంలో వస్తాను" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడు. పది నిమిషాల్లో తిరిగి వచ్చాడు. చేతుల్లో టిఫిన్ పాకెట్లు, ఆపిల్స్ రెండు వారపత్రికలూ ఉన్నాయి.

"ఎందుకండీ ఇవన్నీ?" అన్నాను మొహమాటంగా.

"చాల్లే వూరుకో. నేనూ, రామం ఎంత క్లోజు ఫ్రెండ్సమో తెలిసీ నువ్విలా మాట్లాడటం ఏం బాగాలేదు" అని నన్ను మందలించి సీట్‌మీద కూర్చున్నాడు.

"ఆ ఏమిటి ఇంకా విశేషాలూ మీ అన్నయ్య ఎలా ఉన్నాడు ఆ మధ్య నాకు కనిపించి బాగానే ఉన్నాదని చెప్పాడులే. రామం ఎలా ఉన్నాడు? ఈ మధ్యనే ప్రమోషన్ వచ్చింది కదూ బాగానే ఉండి ఉంటాడు. ఈ మధ్య కొత్త వస్తువులు ఏమైనా కొన్నారా స్కూటరు పాతది మార్చేసి కొత్తది తీసుకున్నారటగా" అంటూ గలగల మాట్లాడేశాడు.

సుబ్బారావులో ఉన్న ప్రత్యేకత ఇది. తనే ప్రశ్నలు వేసుకుని తనే సమాధానాలు చెప్పుకుంటాడు. మాట్లాడుతూ ఉండగానే మా ట్రైన్ బయలు దేరుటకు సిద్ధంగా ఉన్నది అంటూ ఎనౌన్స్‌మెంటు వినిపించింది.

వెంటనే లేచి కంగారుగా పరుగెత్తినట్లే వెళ్ళి రైలు దిగి కిటికీ దగ్గరకు వచ్చి నిలబడ్డాడు.

"ఆ. మరిచిపోయాను. మీ రేడియో ఎలా ఉంది" అని అడిగాడు హఠాత్తుగా.

"బాగానే ఉందండీ. కాకపోతే ఈ మధ్యనే కొంచెం రిపేరు వచ్చింది" అన్నాను.

"అది రిపేరు వచ్చిందా ; రావటానికి వీల్లేదే. దాన్లో ఉన్నవన్నీ ఫారిన్ పార్టుల్లు. అలాటి సెట్ ఇప్పుడెంత ప్రయత్నించినా దొరకదు. ఆ రోజులు కాబట్టి దొరికింది. నీతో తీసుకు రాలేక పోయావా బాగు చేసి నువ్వు మళ్ళీ వెళ్ళేటప్పుడు ఇచ్చేసేవాడినిగా! అయినా ఎలా తెస్తావు నేను స్టేషన్‌లో కలుస్తానని నీకు తెలియదుగా. పో నీ లే. ఈ సారి ఎవరైనా వస్తుంటే వాళ్ళతో పంపించు. రిపేర్ చేసి పంపిస్తా. రామం సమ్మర్‌లో వస్తాడా వాడిని తీసుకు రమ్మని చెప్పు లేకపోతే నేనే అటు వైపు వచ్చినప్పుడు చూస్తాను" అన్నాడు.

తల వూపాను 'అన్నట్టు లక్ష్మీ! చెప్పటం మరిచి పోయాను. నేను టి. వి. చెయ్యటం నేర్చుకున్నాను. ఇంకొంచెం ప్రాక్టీసు చెయ్యాలి. మరోనాలుగునెలల్లో టి. వి. చేసేస్తాను. మీకే ప్రజంటు ఇస్తాను" అన్నాడు ఆదరంగా. నా గుండె ఝారుమంది.

కూత వేసి కదిలింది రైలు. గాభరా పడిపోయాడు సుబ్బారావ్.

"జాగర్త లక్ష్మీ! వెళ్ళగానే లెటర్ రాయి. రిటర్న్‌లో ఆగి మా ఇంట్లో నాలుగు రోజులు ఉండి వెళ్ళు. మీ వాళ్ళందరినీ అడిగానని చెప్పు. రేడియో విషయం అశ్రద్ధ చెయ్యకు" అంటూ ఇంకా ఏదేదో చెబుతుండగానే దూరం అయిపోయాడు. కనపడి నంతవరకు చెయ్యి వూపి తనివి తీరా నవ్వుకున్నాను.

ఈ సుబ్బారావు మా వారి మేనత్త కొడుకు. ఆయనా, ఈయనా ఒకటో తరగతి నించీ ఎమ్.ఎస్సీ. వరకూ కలిసి చదువుకున్నారు. ఇద్దరిదీ కలిపి ఒకటే ప్రాణం. ఆ స్నేహ బంధం వర్ణించలేనిది. ఈ సుబ్బారావు మరీ హడావిడి మనిషి. మొత్తం ప్రపంచం అంతా తనే నడిపిస్తున్నట్లు హడావిడి పడిపోతాడు. ఏ పనీ లేకపోయినా కొంపలు మునిగి పోయినట్లు పరిగెడుతూ ఉంటాడు. ఇతన్ని మొదటి సారి మా పెళ్ళి చదివింపుల సమయంలో చూశాను. అప్పట్లో సన్నగా పొడుగ్గా గడకర్రలా ఉండేవాడు. చదివింపులు చూస్తూ చుట్టూ నిలబడిన జనం లోనించి తప్పుకోండి తప్పుకోండి అంటూ వచ్చి చేతిలోనించి పెద్ద పెట్టె మంటపం మీద పెట్టి చెమట తుడుచుకున్నాడు. "రామశాస్త్రిగారూ ఇది చదివించండి అన్నాడు" మా అత్తగారి వైపు పురోహితుడితో. అలాగే అంటూ కంఠం సవరించుకుని శ్లోకం చదివి.

"మీ పాణిగ్రహణ సమయమునందు మీ బావ గారు సుబ్బారావుగారు మీకు ఇచ్చునది" అని చెబుతూ ఉండగానే గయ్‌మని లేచాడు సుబ్బారావు.

"రామశాస్త్రిగారూ! ఏమిటండీ ఇది! మా రామానికి నేను బహుమతి ఇవ్వటమా? అసలు నా దగ్గర ఏం ఉందండీ వాడికి ఇచ్చేందుకు? అసలు మే మిద్దరం వేరు వేరైతేగా బహుమతులు ఇచ్చుకునేం దుకు? వాడే నేను. నేనే వాడు. ఇది అమ్మాయికి" అన్నాడు ఆవేశంగా.

గతుక్కుమన్నారు రామశాస్త్రిగారు.

"ఒరి నీ ఇల్లు బంగారంగానూ! సుబ్బారావ్! దీనికింత పోట్లాట ఎందుకయ్యా. అమ్మాయికి చది



వించమంటే సరిపోయేదిగా" అంటూ మళ్ళీ సుమంగళీర్యం శ్లోకం చదివి "మీ సోదరులు సుబ్బారావుగారు మీ పాణిగ్రహణ మహోత్సవ సందర్భంలో మిమ్మల్ని ఆశీర్వదించి ఇచ్చినది హార్మణిపెట్టె" అన్నాడు.

నాకు దిగులు వేసింది. నాకు సంగీతం రాదు. మా నాయనమ్మ నాకు సంగీతం నేర్పించాలని చాలా ప్రయత్నించింది కానీ నాకు వంటబట్ట లేదు. చివరికి పెళ్ళి చూపుల్లో నీకు సంగీతం వచ్చా అనే ప్రశ్నకు నాకు తోచిన రీతిలో తల ఆడించేశాను. పెళ్ళయ్యాక పాట పాడమని వాళ్ళు అడిగితే, ఇదేమిటి నాకు రాదని పెళ్ళి చూపుల్లో తల అడ్డంగా ఆడించాసుగా అని దబాయిద్దామనుకున్నాను.

తీరా వీళ్ళు హార్మనీతో సహా పెళ్ళికి తరలి వచ్చారేమిటి, భగవంతుడా ఏం చెయ్యటం అని బెదిరి పోయాను. నా భయం పటాపంచలు చేస్తూ మళ్ళీ గంయ్‌మని లేచాడు సుబ్బారావు.

"తెలీకపోతే అడగరాదుటయ్యా, రామశాస్త్రీ,

నీ ఇష్టం వచ్చినట్లు చదివించెయ్యకపోతే. అది హార్మోణీ కాదు. రేడియో'' అన్నాను కోపంగా.

''ఒరి నీ బండ బడా, సుబ్బారావ్ నీ కోపం ఇక తగ్గదయ్యా'' అని సణుక్కుని మళ్ళీ శ్లోకం చదివి— ''మీ సోదరుడు సుబ్బారావుగారు మిమ్మల్ని ఆశీర్వదించి ఇచ్చినది ఒక రేడియో పెట్టె.'' అన్నాడు రామశాస్త్రిగారు.

నాకు చెప్పలేనంత సరదా వేసింది. కానీ అంతలోనే అనుమానం వచ్చింది. నాకు వచ్చిన అనుమానమే నా పక్కన కూర్చున్న నాన్నగారికీ వచ్చినట్లుంది.

''ఇది ఏ కంపెనీ రేడియో, నాయనా ఆకారం ఇంత గంటంగా ఉందేం?'' అని అడిగారు.

ఘొల్లున నవ్వాడు సుబ్బరావ్.

''ఏ కంపెనీది కాదండీ. ననే స్వయంగా తయారు చేశాను'' అన్నాడు.

''నిజమేనట్రా, సుబ్బా'' అన్నారు మా శ్రీవారు తన్మయంగా. అప్రయత్నంగా ఆయన వంక చూశాను. చంద్రబింబంలా వెలిగి పోతూంది ఆ మొహం. ( అమెరికా వాడు అడుగు పెట్టిన చంద్రబింబంలా కాదు. కవులు వర్ణించే చంద్రబింబంలా )

''అవున్రా, రామం'' అంటూ పెట్టె విప్పి దానిలోనించి మరో చెక్కపెట్టె బయటికి తీశాడు సుబ్బారావు.

''ఓబిల్ ట్రాన్సిస్టరు. కరెంటు పనిలేదు. కేవలం బాటరీతోనే పని చేస్తుంది. నాలుగు బాండ్లు'' అంటూ దాని గుణగణాలను వర్ణించి రేడియో ఆన్ చేశాడు.

కానీ దానిలో నుండీ ఏ విధమైన శబ్దమూ రాలేదు.

''మా కేమీ వినిపించటం లేదు'' అన్నాడు మా అన్నయ్య.

''ఈ సుబ్బారావుగారు స్వయంగా తయారు చేసిన ఈ రేడియో శబ్దం మేధావులకు తప్ప మన లాటి వాళ్ళకు వినిపించదేమో'' అన్నారు మా బావగారు.

అంతా గొల్లున నవ్వారు. పౌరుషం వచ్చిన సుబ్బారావు రేడియో స్విచ్‌లన్నీ ఇష్టం వచ్చినట్లు తిప్పేశాడు. ఫలితం శూన్యం. సుబ్బారావుకి కోపం వచ్చింది. వెంటనే మా పెళ్ళి మండపం మీదికి ఎక్కి కూర్చుని

''రామం ఒక అయిదు పైసల కాయిన్ ఇవ్వరా'' అని అడిగాడు.

ఎదురుగా పళ్ళెంలోని తాంబూలం లోనించి అయిదు పైసల నాణెం తీసి భక్తిగా ఇచ్చారు మా ఆయన. దానితో రేడియో వెనకే స్క్రూలు విప్పి రిపేరు మొదలు పెట్టాడు. మూడునాలుగు నిమిషాల తరవాత హఠాత్తుగా మోగింది రేడియో. ఫుల్ వాల్యూమ్‌లో పెట్టాడేమో అలా ఇలా కాదు సైరన్‌లా కంయ్యుమని మోగింది. అందరూ అదిరి పడ్డారు.

మాది తెల్లవారుజాము లగ్నం. అప్పుడే తెల్లారుతూ ఉంది. ఈ రేడియో శబ్దానికి నిద్ర పోతున్న పిల్లలు అందరూ లేచి ఏడవటం మొదలెట్టారు. ఆ మూలా ఆ మూలా బద్దకంగా పడుకున్న పెద్దవాళ్ళు అదిరి పడి లేచి పరుగెట్టుకుంటూ మండపం దగ్గరకు వచ్చారు.

''అలా దెబ్బ లాడుకుంటున్నారేం? కట్నం పూర్తిగా ఇవ్వలేదా?'' అని ప్రశ్నించారు.

''అబ్బే అలాటిదేమీ లేదండీ. దెబ్బ లాడుకోవటం లేదు. ఇది మా అమ్మాయికి మా అల్లుడి స్నేహితుడు బహుమతిగా ఇచ్చిన రేడియో పాడుతూంది'' అని సమాధానం చెప్పారు నాన్నగారు. గర్వంగా కాలరు ఎగరేసుకున్నారు సుబ్బారావు.

నేను కాపరానికి వెళుతూ మిగిలిన సామాన్లతో పాటు ఆ రేడియోకూడా తీసుకున్నాను. ముందు గదిలో బల్ల వేసి దానిమీద రేడియోని కూర్చో పెట్టాను. ఒక పది రోజులు ఏం పాడిందో, ఏమో ఇక ఆ తరవాత మొండికి వెయ్యటం మొదలు పెట్టింది. ఒక పట్టాన పలికేది కాదు. తీరా అది బద్దకం వదిలించుకుని పాడదాం అనుకునేసరికి ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం అనేసే వాళ్ళు రేడియో వినేవాళ్ళు.

పొద్దస్తమానం ఒంటరిగా గడపాలంటే విసుగు. రేడియోకూడా లేకపోతే మరీ బోర్ కొట్టేది.. విసుగువేసి,

''దిక్కుమాలిన రేడియో. దిక్కుమాలిన స్నేహితుడు'' అని వోపెన్‌గా విసుక్కున్నాను. మా వారికి కోపం వచ్చింది.

''లక్ష్మీ. అలా అమర్యాదగా మాట్లాడకు


# యూకోప్లాన్ ద్వారా బహుముఖంగా మళ్ళీ మళ్ళీ వచ్చే ఆదాయాన్ని మీరు కాదనగలరా?

**యూకోప్లాన్**

సింగల్ సేవింగ్స్. మల్టిపుల్ ఇంటరెస్ట్.

| డిపాజిట్టు రూ. | కాల పరిమితి | మొత్తం గడింపు రూ. |
|---|---|---|
| 150.00 ప్రతినెలా చొప్పున 120 నెలలు | 36వ నెల చివర | 3,366.40 |
| | 72వ నెల చివర | 5,162.20 |
| | 120వ నెల చివర | 17,228,40 |
| మొత్తం | | 25, 757.00 |

వడ్డీరేటు రిజర్వ్ బ్యాంకు ఆదేశానుసారం ఇవ్వబడుతుంది.

యూకోబ్యాంకు తన ఖాతాదారుని యూకోప్లాను మార్గంలో అదరిస్తుంది. ఖాతాదారునితో అతని సొమ్ము ఏవిధంగా డిపాజిట్ల ద్వారా తక్కువ కాలంలో ఎక్కువ సొమ్మును గడించగలదో కూలంకషంగా చర్చిస్తుంది.

యూకోప్లాన్ కేవలం ఒక పొదుపు పథకం మాత్రమే కాదు ఏకైక బహుముఖ వడ్డీ సంపాదనా మార్గం. మీకు చేతనైనంత ఆదా చెయ్యండి. దాన్ని యూకోబ్యాంకు సత్ఫలితాలనిచ్చే మార్గాలకు మళ్లిస్తుంది.

యూకోప్లాన్‌ద్వారా ఖాతాదారుడు తక్కువ కాలంలో ఎక్కువ ఫలితాన్ని కేవలం నెలకు 150 రూ॥ ఆదా చెయ్యటం ద్వారా ఏ విధంగా పొందవచ్చో చదవండి.

యూకోబ్యాంక్‌లో - యూకోప్లాన్ ద్వారా.

**యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్**

మీకు దగ్గరలోవున్న మంచి సదుపాయాలున్న బ్యాంక్

UCO/CAS-128/83.TEL



# నిత్య దీపావళి

## సూరజ్ ప్రసాద్

రోజురోజుకూ
రోదసిలోకి పోయే
నిత్యావసర వస్తువుల ధరలు
తారాజువ్వలను తలపిస్తుంటే—
రహదారులపైనో
చెట్టాపట్టా లేసుకున్న
పట్టాల పైనో
రోజుకో భయంకర ఘటన
ప్రక్కలో ఆటంబాంబుల ప్రేలుస్తుంటే—
చిన్నమైనా లేని
చిన్ని పసిడికోసం
పసిపాపల హత్యల అవుట్లు
నింగికెగిరే నిజాయితీ
విమానాల విన్యాసాలు
అవినీతి భూచక్ర
అవక్ర విక్రమాలు
కమ్మగా కనుల విందు చేస్తుంటే—
ఆకాశహర్మ్య ముంగిళ్లైనా
మధ్య తరగతి లోగిళ్లైనా
ప్రకృతి నిత్యం పలకరించే
పూరిగుడిసె పరిసరమైనా
కొన్ని గంటల పాటు
రోజు అమావాస్యను
చవిచూస్తుంటే ...
కాదా ... మరి ...
'నిత్య దీపావళి ! ! !'

వాడు నా ప్రాణ స్నేహితుడు. వాడూ, నేనూ ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే వాళ్ళం'' అన్నారు.

''దానికి నే నేం చేసేది? అయినా మీ ఇంట్లో మంచాలు, కంచాలు తక్కువ కాబోలు. అందుకే ఇద్దరేసి ముగ్గురేసి, ఒకే కంచం వాడుకునే వాళ్ళు కాబోలు'' అన్నాను.

ఇద్దరం పోట్లాడుకున్నాం. ఆ తరవాత నెల రోజులకి, మా కొత్త కాపరం చూడడానికి వచ్చాడు మా రేడియో సృష్టికర్త. యోగక్షేమాలు, కుశల ప్రశ్నలు అయ్యాక.

''మీ రేడియో ఎలా ఉంది?'' అని అడిగాడు.

''దాని కేం లక్షణంగా ఉంది. కాకపోతే పాడదు. అంతే'' అన్నాను కసిగా.

''పాడదా? రిపేరు వచ్చిందా? ఎందు కొచ్చిందబ్బా? అలా రావడానికి వీల్లేదే'' అంటూ అసంభవమైన సంఘటన విన్నవాడిలా ఆశ్చర్యపడి పోయి

''ఇలా పట్టా చూస్తాను'' అన్నాడు.

రేడియో అతనికి అందించాను. నట్టింట్లో మఠం వేసుకుని కూర్చుని రేడియో విప్పి దానినించి ఒక సిమెంటు బస్తాడు సామాన్లు బయటికి తీసి వాటి న్నింటినీ సర్దేశాడు.

ఈ రిపేరుకి రెండు మూడు గంటలు పట్టింది. అంతసేపూ మా ఆయనా సుబ్బారావు పక్కనే కూర్చుని ఆపరేషను చేసే డాక్టర్‌కి అసిస్ట్ చేసే నర్సులా అన్నీ అందించాడు. రేడియో ఆన్ చేశాడు. గరగర లాడింది.

''వెరీగుడ్ బాగయిపోయింది ఇక డోకా లేదు. అంతగా పలకకపోతే రెండు లెంపకాయలు వెయ్'' అన్నాడు నాతో.

''ఎవరికి? మీ ఫ్రెండ్‌కా'' అని అడిగాను. గయ్‌మని లేచాడు.

''ఏమి టేమిటి? ఎంత ధైర్యం నీకు? వాడంత చులకన అయిపోయాడా నీకు? లోకం అంతా గాలించినా ఇటువంటి మనిషి మరొకడు కనిపిస్తాడా? అసలు ఇదంతా నా ఖర్మ. నాకే ఒక చెల్లెలు ఉంటే వాడికే గతి పట్టేది కాదు'' అన్నాడు కోపంగా.

''సరేలెండి. ఇప్పుడు బాధపడి ఏం ప్రయోజనం? ఇంతకీ నేను లెంపకాయలు ఎవరికి వెయ్యను'' అని శాంతింప జేశాను. ''రేడియోకి'' అన్నాడు. అంతే కాదు మరి కొన్ని కిటుకులుకూడా చెప్పాడు.

''షార్ట్‌వేవ్ కావాలి అంటే నాలుగు లెంపకాయలు వెయ్. మీడియం వేవ్‌కి రెండు మొట్టికాయలు తగిలించు'' అంటూ చెప్పుకొచ్చాడు.

వాటిని అక్షరాలా పాటిస్తూ కొంత కాలం అవస్థలు పడ్డాను. ఆ తరవాత ఆ రేడియోకి మరీ గారం ఎక్కువయింది. ఒళ్ళో పెట్టుకునికూర్చుంటే కానీ పలికేది కాదు. ఇక అవస్థ పడలేవనీ, ఈ రేడియోకి రిటైరుమెంటు ఇచ్చి మరో రేడియో కొనమని శతవిధాలా ప్రార్థించాను. అందులో మిత్రద్రోహం ఏమీలేదని మొత్తుకున్నాను. మీ సుబ్బారావంటే మీ కెంత ప్రేమో నాకు తెలుసు. అతనెంతో మంచివాడు అమాయకుడు కాదనను.

కానీ అతనికి ఇచ్చినంత గౌరవం ఈ వెధవ రేడియోకి ఇవ్వక్కర్లేదు అని నచ్చ చెప్పాను. ఎన్ని చెప్పినా వినిపించుకోలేదు మా యజమానిగారు.

నేను పోట్లాడిన మరునాడే ఒక మిత్రుడిని వెంట బెట్టుకొచ్చారు. అతని చేత రిపేరు చేయించారు. అతనికి ఉప్మాచేసి పెట్టమని నన్ను ఆదేశించారు. ఆ ఉప్మా తింటూ తన స్నేహితుడు సుబ్బారావు తన కెంత ఆప్తుడో వివరించారు. ఉప్మా తిని, నాలుగు కప్పుల కాఫీ తాగి రిపేరు ముగించాడు ఆ మిత్రుడు. కొండనాలికకి మందు వేస్తే ఉన్న నాలిక ఊడిపోయినట్లు ఆరిపేరుతో వాల్యూమ్ కంట్రోలు పోయింది మా రేడియోకి. కర్ణపుటాలు బద్దలై పోయేలా అరిచింది. చుట్టు పక్కల ఇళ్ళవాళ్ళు అందరూ చేస్తున్న పనులు వదిలి వేసి పరిగెత్తుకు వచ్చారు కంగారుగా ఏమిటి ఏమయింది? అని అడిగారు. ఏదో చెప్పి పంపించాం.

ఈ హడావిడిలో చల్లగా జారుకున్నాడు రేడియో మెకానిక్కు. ఆ మరునాడు మరో ప్రబుద్ధుడిని వెంట బెట్టుకొచ్చారు! ''ఉప్మా చేస్తావా?'' అని అడిగారు. నాకు కోపం వచ్చి రవ్వలేదు పొమ్మన్నాను. కేవలం కాఫీ ఇచ్చి వూరుకున్నాను. అతను బాగానే రిపేరు చేశాడు. కానీ ఏదో చిన్న పొరపాటు జరిగిందట. ట్యూనింగ్ స్విచ్ కుడి వైపుకు తిప్పితే ముల్లు ఎడం వైపు నడవటం. ఎడం వైపు తిప్పితే కుడి వైపు వెళ్ళటం జరిగింది.

''లక్ష్మీ. ఇదుగో చూడు. నీకు ఇటువైపు మీటర్ల స్టేషన్ కావాలంటే స్విచ్ అటు తిప్పు అటు వైపు కావాలంటే'' అంటూ వివరిస్తూ ఉన్న శ్రీవారికి చేతులెత్తి నమస్కారం చేశాను.

''నా వల్ల కాదు మహాప్రభో. ఇక నేను ఈ పాట్లు పడలేను. ఆ రేడియోకి ఒక నమస్కారం. మీకు మరో నమస్కారం. నన్ను ఇలా బతకనివ్వండి'' అన్నాను.

ఆ తరవాత ఆ రేడియోని చెయ్యి వేసి ముట్టుకోలేదు. ఆయన మాత్రం ప్రతి రోజూ రాత్రి పూట ఆ రేడియోని ఒళ్ళో కూర్చో పెట్టుకుని శ్రద్ధగా వినేవారు. అలా కొన్నాళ్ళు గడిచింది.

ఒక రోజు ఆయనకి ఆఫీసుకి అర్జంటుగా చూడవలసిన పని మిగిలి పోతే ఆ ఫైళ్ళు ఇంటికి తెచ్చుకున్నారు. ఆ వేళే ఇంగ్లండ్ భారత జట్ల మధ్య ఇంగ్లండులో క్రికెట్ టెస్ట్ జరుగుతుంది. మా వారికి క్రికెట్ అంటే మహా పిచ్చి. అందులోనూ ఆ వేళ ఆట బ్రహ్మాండంగా ఉందిట. అది వింటూ ఫైళ్ళు చూసుకోవాలి. కానీ అదెలా సాధ్యం?, రేడియోనిఒళ్ళో పెట్టుకునికూర్చుంటేకానీకామెంట్రీ రాదు. కామెంట్రీ వినాలంటే ఆఫీస్ వర్క్ పూర్తి కాదు. నన్ను పిలిచి

''ఇదుగో ఇలా రా ఇక్కడే కూర్చుని ఈ రేడియో పట్టుకో'' అన్నారు. దొరికిన అవకాశం వదులుకోదలచుకోలేదు నేను. అందుకే ''అయాం సారీ'' అన్నాను.

తనదాకా వస్తేగాని తెలియదన్నట్లు పది నిమిషాలు నానా హైరానా పడిపోయారు. చివరికి విసుగు వేసి. ''ఛీ. దరిద్రపు రేడియో'' అని విసుక్కుని ఉన్న పాటున లేచి బజారుకి వెళ్ళి ముచ్చటైన మూడు బాండ్ల ట్రాన్సిస్టర్ కొనుక్కొచ్చారు.

వెంటనే మా పాత రేడియోని అటక మీద పడేశాను. ఎప్పుడైనా సుబ్బారావు వస్తున్నాడు అని తెలియగానే దాన్ని కిందికి దించి బల్లమీద పెడతాము. వచ్చీ రాగానే దాని వివరా అడిగి దాన్ని చీల్చి చెండాడి దాని చేత పాడిస్తాడు. అతను వెళ్ళగానే మళ్ళీ అటక ఎక్కించేస్తాము. ఆ అవస్థ వదిలిందీ అంటే ఇప్పుడు టి. వి. చేసి ఇస్తాడట. మళ్ళీ ఎన్ని అవస్థలు పడాలో తలుచుకుంటేనే భయంగా ఉంది. *